జల వనరులను పరిరక్షించాలి

వనస్థలిపురం, మార్చి 23: ప్రకృతి జలవనరులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జలమండలి 10వ డివిజన్ జనరల్ మేనేజర్ బలరామరాజు, 20వ డివిజన్ జీఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సేఫ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. పాత ఇంకుడు గుంతలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణాధారమైన నీటిని వృథా చేయవద్దన్నారు. భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. అవకాశమున్న ప్రతీ చోట ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సీఈవో చైర్మన్ సుధాకర్, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకుడు గుంతను పునరుద్ధరిస్తున్న జల మండలి అధికారులు, సిబ్బంది తదితరులు

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మాట్లాడుతున్న మేయర్ దుర్గా

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

బడంగ్‌పేట, మార్చి 23: నీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ ఆదేశించారు. శనివారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నీటి సమస్యపై హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ఎద్దడిని ఎలా అరికట్టాలో చర్యలు తీసుకోవాలన్నారు. ఏ కాలనీలో నీటి సమస్య జఠిలంగా ఉందో ముందు గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య రాకముందే ప్లాన్ చేయాలన్నారు. అధికారులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు వివేక్, వెంకన్న, శ్రీనివాస్‌లు, మహిపాల్, కార్పొరేటర్ అర్కల భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మంచినీటి వృథాను అరికట్టాలి..

మన్సూరాబాద్, మార్చి 23: మంచినీటి వృథాను అరికట్టకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్ డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలో కాలనీ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి అధ్యక్షతన సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ సహకారంతో నీటి సంరక్షణ, వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీడ్ సంస్థ సీఈఓ నాగబ్రహ్మచారి, సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాక్‌టౌన్‌కాలనీలో ర్యాలీ..

బావితరాలకు నీటి వనరులను కాపాడుకోవాలి..

హయత్‌నగర్ శ్రీచైతన్య స్కూల్‌లో..

హయత్‌నగర్, మార్చి 23: బావితరాలకు నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ మాదవి అన్నారు. శనివారం ప్రపంచ జలదినోత్సవం పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని శ్రీచైతన్య సాయినగర్ బ్రాంచి హైస్కూల్‌లో ''సీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ సహకారంతో నీటి సంరక్షణ, వినియోగం, శాంతి కోసం నీరు'' అనే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం, నిబంధనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఎన్జీఓస్ చీఫ్ నాగబ్రహ్మచారి, మేనేజర్ రాజు, ప్రిన్సిపాల్ అంజనీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్

మన్సూరాబాద్, మార్చి 23: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సూర్యోదయకాలనీకి చెందిన నవీన్ తలకు అత్యవసర సర్జరీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్జరీ చేయించలేని స్థితిలో ఉన్న నవీన్ కుటుంబ సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేయించిన రూ.లక్ష ఎల్ఓసీ పత్రాన్ని శనివారం బాధితుడి కుటుంబస భ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధి ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజిరెడ్డి, సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపాలని కలెక్టర్‌కు వినతి

బడంగ్‌పేట, మార్చి 23: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ ప్రధాన రహదారిపై ఉన్న సాయి బాలాజీ టౌన్‌షిప్‌లో అడ్డుగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని కాలనీవాసులు శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసి భరత్ సింహారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నాయన్నారు. వర్షాకాలంలో వరద నీరు పోయో దారిలోనే పెట్రోల్ బంక్‌లు, పెద్ద పెద్ద షెడ్లు వేస్తాన్నారన్నారు. గతంలో అనేక మార్లు సాయి బాలాజీ టౌన్‌షిప్ మునిగిపోయి నెలల తరబడి నీటిలో ఉన్న సందర్భాలు ఉన్నాయన్నారు. వరద కాల్వలకు అడ్డంగా నిర్మాణాలు చేశారన్నారు. వర్షాకాలంలో కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.

కలిసి నడుద్దాం కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం

- నేడు జిల్లెలగూడలో చేవెళ్ల ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం
- బీఆర్ఎస్ నేతలు తరలిరావాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపు

బడంగ్‌పేట, మార్చి 22: చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ నెల 24న ఆదివారం ఉదయం 10గంటలకు మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రజలంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. చేవెళ్ల కోటపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న మేయర్లు, చైర్మన్లు, జెడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కవాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతారని చెప్పారు.అవుతున్నారన్నారు.

ప్రజావ్యతిరేఖ విధానాలపై నిరసన

సైదాబాద్, మార్చి 23: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ఖండిస్తూ శనివారం సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సౌత్ డిస్ట్రిక్ కమిటీ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ సంతోష్‌నగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్తీ సీపీఎం పార్టీ నాయకురాలు మీనా, నాయకులు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ ఆధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. బీజేపీ పార్టీ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణాయాలు తీసుకుంటుందని, దేశంలో మిగతా పార్టీల అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ దంపతులు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బేరా బాలకిషన్ పాల్గొన్నారు. - చంపాపేట, మార్చి 23

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేస్తున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్. - మలక్‌పేట, మార్చి 23

సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేసి చేతివృత్తి వస్తువులను బహుమతిగా అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నేతలు

చేతి వృత్తులకు చేయూతనివ్వాలి

చంపాపేట, మార్చి 23: చేతి వృత్తులకు చేయూతనివ్వాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కుందారం గణేశ్‌చారి, ఎర్రవెల్లి బాలచారి, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి విష్ణుచారి, కోశాధికారి తాటికొండ శ్రీరాములుచారి, ఉపాధ్యక్షులు సుంకోజు రమేశ్‌చారి, మారోజు వెంకటేశంచారి, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలి

కందుకూరు, మార్చి 23: పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని రంగారెడ్డి జిల్లా ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమల అధికారి నీరజ గాంధీ తెలిపారు. శనివారం సరస్వతిగూడ గ్రామంలో శ్రీనివాస్‌రెడ్డికి చెందిన ఖర్జూరా, మల్బరీ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యానవన తోటల్లో పాటించాల్సిన మెలకువలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించిన అనంతరం మాట్లాడుతూ.. పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫాంలను ఏర్పాటు చేసుకున్నట్లయితే 4ఏండ్ల అనంతరం ఎకరాకు ఐదు వేల వరకు ఆదాయం వస్తుందని చెప్పారు. రైతులు లాభసాటి పంటలను వేసుకోవాలని సూచించారు. రైతులు ఆర్థికంగా ఎదగటానికి పండ్ల తోటలతో పాటు కూరగాయాల పంటలను వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏడీహెచ్ సంజయ్ కుమార్, మండల ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య, రైతులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన

ఎల్బీనగర్, మార్చి 23: కొత్తపేట డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ఫేజ్-1,2లో కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ పర్యటించారు. కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు తమ కాలనీలో మంచినీటి ఎద్దడి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. జలమండలి అధికారులతో మాట్లాడి మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్‌నాయక్, కిషన్, స్వామి, భిక్షపతి, దుర్గేశ్, బాలు నాయక్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై డీసీపీకి వినతి

కొత్తపేట డివిజన్‌లోని కొత్తపేట ఓమ్ని ఆస్పత్రి నుంచి నాగోలు చౌరస్తా వరకు పలు కూడళ్ల వద్ద ట్రాఫిక్ చిక్కులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఓమ్ని ఆస్పత్రితో పాటు మారుతీనగర్ వెళ్లే మార్గంలో, కమర్షియల్ టాక్స్ కాలనీ చౌరస్తా, మోహన్‌నగర్ చౌరస్తా, నాగోలు చౌరస్తా ప్రాంతాల్లో ట్రాఫిక్ చిక్కులు ఎదురవుతున్నాయని.. ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్, మార్చి 23: ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శనివారం ఛావునీ డివిజన్ పరిధిలోని అయూబీ మసీదు సమీపంలో కొనసాగుతున్న సివరేజీ లైన్, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు ఉన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

చాదర్‌ఘాట్, మార్చి 23: అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. సుమారు 6కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు చార్మినార్ ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. పశ్చిమ బెంగాల్ మెడినీపూర్, మేనకాపూర్ ప్రాంతానికి చెందిన షేక్ ఆలం(44) ఒడిశాలోని బరంపురం నుంచి నగరంలోని దూల్‌పేట్ ప్రాంతానికి గంజాయి రవాణా చేస్తున్నాడు., చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సిటీ కాలేజీ సమీపంలో పేట్లబురుజు నుంచి ముస్లిం జంగ్ వైపు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ట్రావెల్ బ్యాగ్‌లో గంజాయిని తీసుకెళ్తున్న షేక్ ఆలంను అదుపులోకి తీసుకున్నారు. ట్రావెల్ బ్యాగులోని సుమారు 6కిలోల గంజాయిని బరంపురంలో రూ.10వేలు చొప్పున కొనుగోలు చేసి దూల్‌పేటలో కిలో రూ.15వేల చొప్పున విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు నిందితుడు విచారణలో అంగీకరించాడని తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకొని.. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు ఎండీ. సలీం, కె.శ్వేత కుమారి ఉన్నారు.

నేటి నుంచి యోగా తరగతులు

ఎల్బీనగర్, మార్చి 23: దిల్‌సుఖ్‌నగర్ భవానినగర్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్‌లో మార్చి 24 నుంచి సిద్ధి సమాది యోగా శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని శిక్షకులు ఆర్.సద్గుణచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం సిద్ధి సమాది యోగా శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈనెల 24 ఆదివారం నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో భవానినగర్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్‌లో శిక్షణ ఉంటుందన్నారు. మెడిటేషన్, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ఆసనాలు, ఆహారపు అలవాట్లపై శిక్షణ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 93933 57033లో సంప్రదించాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బడంగ్‌పేట, మార్చి 23: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని హయత్‌నగర్ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వినీతాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్‌నగర్ ప్రాజెక్టుకు సంబంధించిన శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు శనివారం సరూర్‌నగర్‌లో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. పోషన్ పఖ్వాడా వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో వినీతాదేవి మాట్లాడుతూ.. మగ బిడ్డలతో పాటు ఆడ బిడ్డలను సమానంగా చూడాలన్నారు. ఇద్దరి మధ్యన బేదాభిప్రాయాలు లేకుండా పెంచాలన్నారు. పురుషులతో పాటు మహిళలను ప్రోత్సహించడంతో మంచి ఫలితాలు వస్తాయన్నారు. మహిళా చైతన్యం అయితేనే ఇల్లు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో రక్త హీనత లోపం ఉంటే పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నారాయణమ్మ, సావిత్రి, వనజ, కళ్యాణి, అనిత, గీత, హర్షిత, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు బిరుదు యశోద, అనంత, శోభ, రేణుక, మహేశ్వరి, ఇందిర, శ్రీలత, వరలక్ష్మి, మస్రు, రజిని, నిర్మల తదితరులు ఉన్నారు.

సరూర్‌నగర్‌లో చిన్న పిల్లలకు అన్న ప్రాసన చేయిస్తున్న సీడీపీవో వినీతాదేవి

వైదిక ధర్మ విస్తరణకు పాటు పడుతున్నాం

సైదాబాద్, మార్చి 23: కుల మతాలకు అతీతంగా వైదిక ధర్మ విస్తరణే లక్ష్యంగా పని చేస్తున్నామని దయానంద్ భవన్ సమితి అధ్యక్షుడు మ్యాడం సుధాకర్ గుప్తా తెలిపారు. అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్‌లోని దయానంద్ సరస్వతి మహావిద్యాలయంలో శనివారం జరిగిన నూతన భవన సమూదాయం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దయానంద్ సరస్వతి ఆశయాలకు అనుగుణంగా వైదిక ధర్మాన్ని పరిచయం కోసం ఆర్యసమాజ్ పద్ధతిలో వేద ప్రవచనాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, భగవద్గీత, సనాతన ధర్మ నియమాలపై పిల్లలకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా విద్యార్థులకు సనాతన ధర్మ నియామాలు, వేదాల తోపాటు సీబీఎస్‌సీ కోర్సులో విద్యను బోధించటం జరుగుతుందని, తమకు కేంద్ర ప్రభుత్వ అనుమతి ఉందన్నారు. సంస్థను ఏర్పాటు చేసి 60 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపకులు మ్యాడం మారయ్య గుప్తా, పెంటమ్మలకు చెందిన ఐదు తరాల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కుటుంబ సభ్యులందరూ ఒకే వేదిక చేరి ఆట, పాటలతో సందడి చేశారు. అదే విధంగా మ్యాడం కుటుంబానికి చెందిన జ్ఞాపకాల పుస్తకాన్ని ఆవిష్కరించి, పలువురిని సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ గుప్తా, శ్రీకాంత్ గుప్తా, మదన్‌మోహన్ గుప్తా, అశోక్‌గుప్తా, అశ్విన్‌గుప్తా, కొత్తూరు జయప్రకాశ్ గుప్తా, రామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు..

మన్సూరాబాద్, మార్చి 23: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిసర ప్రాంత కాలనీల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. సుష్మ చౌరస్తా నుంచి పనామా చౌరస్తా మార్గంలో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుష్మ మార్గంలో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల వలన సదరు ప్రాంతంలో సివరేజీ లైన్లు బ్లాక్ కావడంతో పరిసర కాలనీల్లో మురుగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. వర్షా కాలం ప్రారంభం లోపు పనులను త్వరితగతిన పూర్తి చేసి లోతట్టు ప్రాంతాలైన గణేశ్‌నగర్, సాయినాథ్‌కాలనీ, మల్లికార్జున్‌నగర్, బ్యాంకుకాలనీ, ఆగమయ్యకాలనీ, హకీమాబాద్‌లో వరద, మురుగునీటి సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఈఈలు రమేశ్‌బాబు, ధర్మారెడ్డి, ఏఈలు చంద్రశేఖర్‌రెడ్డి, శరత్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సీతారాం, నాయకులు పోచబోయిన కృష్ణాయాదవ్, సత్యనారాయణ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి

మన్సూరాబాద్, మార్చి 23: మన్సూరాబాద్ సర్వే నం.4,6లో ఉన్న మాదిగల శ్మశానవాటికలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మన్సూరాబాద్ గ్రామానికి చెందిన మాదిగ కులస్తులు సదరు ప్రాంతంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. శ్మశానవాటిక అభివృద్ధికోసం గతంలో రూ.36లక్షల నిధులు మంజూరై పనులు చేపడుతున్న సమయంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారని తెలిపారు. సదరు ప్రాంతంలో అటవీశాఖ నిధులతోనే పనులు చేపట్టాలని.. జీహెచ్ఎంసీ నిధులతో పనులు చేపడితే కేసులు పెడుతామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారని తెలిపారు. కాగా ఇటీవల జీహెచ్ఎంసీ నుంచి మంజూరైన రూ. 28 లక్షల నిధులతో మాదిగల శ్మశానవాటిక గుండా యూజీడీ ట్రంకులైన్ పనులు చేపట్టారని తెలిపారు. శ్మశానవాటిక అభివృద్ధికి ఆటంకాలు కల్పించిన అటవీశాఖ అధికారులకు యూజీడీ ట్రంకులైన్ ఏర్పాటు కోసం మాదిగల స్మశానవాటిక నుంచి పనులు చేపట్టినది కనపడటం లేదా అని ప్రశ్నించారు. మాదిగల శ్మశానవాటిక అభివృద్ధి పనులను అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు శ్మశానవాటిక అభివృద్ధికి అనుమతి ఇవ్వాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంజాల రమేశ్, యంజాల సురేశ్, చందు, యాదగిరి, సత్య, సాయికిరణ్, చింటూ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ సీం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త. - మన్సూరాబాద్, మార్చి 23

ఎన్టీఆర్‌నగర్‌ను రెగ్యులరైజేషన్ చేయాలి

ఆర్కేపురం, మార్చి 23: ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని పేదలు నివాసముండే ఇండ్ల స్థలాలను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని దిఅర్బన్ హట్స్ స్లమ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ట్విన్ సిటీస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, బస్తీ వాసులు శనివారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌నగర్‌